తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చూరగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి : 04 సంచిక : 165 విజయవాడ సంపాదకులు బి.అనిల్ కుమార్ 11-నవంబర్ 2024 పేజీలు : 10 వెల రూ.6/



అడవుల రక్షణకు అటవీశాఖ

## అధికారులకు పూర్తి స్వేచ్ఛనిస్తున్నాం

-గుంటూరులో అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ పర్యటన
-అరణ్య భవన్ లో అమరుల సంస్మరణ సభకు హాజరు
-అమరుల త్యాగాలను ఎప్పటికీ మర్చిపోరాదని వెల్లడి

ఏపీ డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ నేడు గుంటూరులో పర్యటించారు. గుంటూరు అరణ్య భవన్ లో జరిగిన అటవీశాఖ అమరవీరుల సంస్మరణ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ, అటవీ అమరులకు స్తూపాలు నిర్మించి నివాళులు అర్పిద్దామని పిలుపునిచ్చారు. విధినిర్వహణలో 23 మంది సిబ్బంది ప్రాణాలు కోల్పోయారని వెల్లడించారు. వారిలో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు సిబ్బంది ఉన్నారని తెలిపారు.

2లో



తగిన వ్యక్తులకే పదవులిచ్చాం..

## బాధ్యతగా పనిచేయండి

-ఏపీలో రెండో విడత నామినేటెడ్ పదవుల కేటాయింపు
-కొత్తగా నామినేటెడ్ పదవులు పొందినవారికి చంద్రబాబు శుభాకాంక్షలు
-తగిన వ్యక్తికి తగిన గౌరవం విధానంతో పదవులు కల్పించామని వెల్లడి

విజయవాడ: ఏపీలోని కూటమి ప్రభుత్వం రెండో విడత నామినేటెడ్ పోస్టులు ప్రకటించిన సంగతి తెలిసిందే. నామినేటెడ్ పదవుల మొదటి లిస్టులో 20 చైర్మన్ పోస్టులు, ఒక వైస్ చైర్మన్ పోస్టు భర్తీ చేసిన ప్రభుత్వం రెండో లిస్టులో ఏకంగా 62 మందికి చైర్మన్ పదవులు, సలహాదారు పదవులు కట్టబెట్టింది. సుదీర్ఘ కసరత్తు తరువాత పదవుల కోసం వచ్చిన 30 వేల దరఖాస్తులను స్వయంగా పరిశీలించిన ముఖ్యమంత్రి నేతలను వివిధ పోస్టులకు ఎంపిక చేశారు.వీటిలో 60 రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ పదవులు కాగా క్యాబినెట్ హోదాతో రెండు సలహాదారు పోస్టులు ఉన్నాయి.

2లో

## ఓటరు నమోదుకు 284 దరఖాస్తులు: కమిషనర్

-ఓటరు నమోదును పరిశీలిస్తున్న కమిషనర్ రవీంద్రబాబు

**కర్నూలు న్యూసిటీ, నవంబరు 10:** నియోజకవర్గం లోని 258 పోలింగ్ కేంద్రాల వద్ద శని, ఆదివారాల్లో నిర్వహించిన ప్రత్యేక ఓటరు నమోదుకు 284 దరఖాస్తులు వచ్చినట్లు నగర పాలక కమిషనర్, కర్నూలు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధకారి ఎస్.రవీంద్ర బాబు అన్నారు. ఆదివారం కేవీఆర్ జూనియర్ కళాశాల, మున్సిపల్ ప్రైమరీ స్కూల్, మున్సిపల్ ఉర్దూ ప్రైమరీ స్కూల్, రోజా స్ట్రీట్,



ప్రకాష్‌నగర్ మున్సిపల్ హై స్కూల్, నరసింహారెడ్డినగర్, కప్పల్‌నగర్, లేబర్ కాలనీ, వెంకటరమణ కాలనీ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాలను కమిషనర్ పరిశీలించారు.

2లో

## లూటీ చేసిన సొమ్ములు కక్కిస్తాం



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్-జేఎంఎం కూటమిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిప్పులు చెరిగారు. ఇసుక మైనింగ్‌లో కోట్లాది రూపాయలను నేతలు (%జీవీపీ%) దోచుకున్నారని, వారి వద్ద కుప్పలుతెప్పలుగా నోట్ల కట్టలు బయటపడ్డాయని చెప్పారు. ఈ దోచుకున్న సొమ్మంతా ప్రజల సొమ్ము కాదా? అని ప్రశ్నించారు. ఆ సొమ్మంతా రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కక్కిస్తామని, అవినీతిపరులను కఠినంగా శిక్షిస్తామనని హామీ ఇచ్చారు. ఈ పోరాటాన్ని కోర్టుల ముందుంచుతామని, మీ సొమ్ము మీకే వెచ్చిస్తామని స్పష్టం చేశారు.

2లో



ఐదుగురు ఐఏఎస్ ఆఫీసర్ల బదిలీ.. రోనాల్డ్ రోస్‌కు

## కీలక పోస్టింగ్!

విజయవాడ: ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేయడంతో పాటు మరికొంతమందికి పోస్టింగ్‌లు ఇచ్చింది.

2లో



ముంబై: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి ప్రభుత్వం తిరిగి గెలిస్తే పగ్గాలు చేపట్టే ముఖ్యమంత్రి ఎవరు? దీనిపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా

: మహారాష్ట్ర తదుపరి సీఎం షిండే కాదా?..

## అమిత్‌షా ఏమన్నారంటే

ఆదివారంనాడిక్కడ ఎన్నికల మేనిఫెస్టో విడుదల అనంతరం మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. మహాయుతి ప్రభుత్వం పూర్తి మెజారిటీతో తిరిగి అధికారంలోకి వస్తుందని, ఎన్నికల అనంతరం భాగస్వామ్య పార్టీలు సమావేశమై తదుపరి ముఖ్యమంత్రి ఎవరనే దానిపై నిర్ణయం తీసుకుంటాయని చెప్పారు.

2లో

# తగిన వ్యక్తులకే పదవులిచ్చాం.. బాధ్యతగా పనిచేయండి: సీఎం చంద్రబాబు

**-ఏపీలో రెండో విడత నామినేటెడ్ పదవుల కేటాయింపు**
**-కొత్తగా నామినేటెడ్ పదవులు పొందినవారికి చంద్రబాబు శుభాకాంక్షలు**
**-తగిన వ్యక్తికి తగిన గౌరవం విధానంతో పదవులు కల్పించామని వెల్లడి**

**విజయవాడ**: ఏపీలోని కూటమి ప్రభుత్వం రెండో విడత నామినేటెడ్ పోస్టులు ప్రకటించిన సంగతి తెలిసిందే. నామినేటెడ్ పదవుల మొదటి లిస్టులో 20 చైర్మన్ పోస్టులు, ఒక వైస్ చైర్మన్ పోస్టు భర్తీ చేసిన ప్రభుత్వం%ా% రెండో లిస్టులో ఏకంగా 62 మందికి చైర్మన్ పదవులు, సలహాదారు పదవులు కట్టబెట్టింది. సుదీర్ఘ కసరత్తు తరువాత%ా% పదవుల కోసం వచ్చిన 30 వేల దరఖాస్తులను స్వయంగా పరిశీలించిన ముఖ్యమంత్రి నేతలను వివిధ పోస్టులకు ఎంపిక చేశారు. వీటిలో 60 రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ పదవులు కాగా%ా% క్యాబినెట్ హోదాతో రెండు సలహాదారు పోస్టులు ఉన్నాయి. పదవులు పొందిన అందరికీ ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలిపి%ా% వారికి అభినందనలు తెలియజేశారు. పదవులను బాధ్యతగా భావించి ప్రజల కోసం నాయకులు పనిచేయాలని సూచించారు. "పదవుల ఎంపికపై సుదీర్ఘమైన, పటిష్టమైన కసరత్తు చేశాము. ఎంతో మంది ఆశావాహులు ఉన్నారు. అయితే కష్టపడిన వారికి న్యాయం చేయాలనే అంశం ప్రాతిపదికగా ముందుగా మిమ్మల్ని ఎంపిక చేశాము. పార్టీ కోసం మీ పోరాటం, కష్టం, త్యాగం, పనితీరు, విధేయత, క్రమశిక్షణ ఆధారంగా ఈ ఎంపికలు జరిగాయి. సార్వత్రిక ఎన్నికల్లో సరైన వ్యక్తికి సరైన చోట టిక్కెట్ అనే విషయంలో అనుసరించిన విధానం మంచి ఫలితాన్ని ఇచ్చింది. స్వయంగా ప్రజల నుంచి మీ ఎమ్మెల్యేగా ఎవరిని కోరుకుంటున్నారు అని ఐవీఆర్ఎస్ ద్వారా తెలుసుకుని%ా% ప్రజామోదం ఉన్నవారికే టిక్కెట్లు ఇచ్చాము. ప్రజలు ఆ విధానాన్ని స్వాగతించారు. అందుకే చరిత్రలో లేని విధంగా 93 శాతం స్ట్రైక్ రేట్ తో, 57 శాతం ఓట్ షేర్ తో కూటమికి పట్టం కట్టారు. నేడు నామినేటెడ్ పదవుల విషయంలో కూడా అదే సూత్రాన్ని అవలంబించాం. ముఖ్యంగా తీవ్ర ప్రతికూల పరిస్థితుల్లో పార్టీ కోసం పనిచేసిన వారికి పదవులు ఇచ్చాం. గత ప్రభుత్వ దాష్టీకాలను ఎదుర్కొని 5 ఏళ్లు ధైర్యంగా నిలబడిన వారికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాం. కేసులు, దాడులు, వేధింపులకు గురైన వారిని గుర్తుపెట్టుకుని గౌరవించాం. ఎన్ని సవాళ్లు వచ్చినా నిలబడి పోరాటం చేసిన వారికి, మహిళలు, యువతకు నామినేటెడ్ పదవుల్లో అవకాశాలు కల్పించాం. బూత్ స్థాయి కార్యకర్తలకు రాష్ట్ర స్థాయి పదవులు ఇచ్చే ఏకైక పార్టీగా మన తెలుగుదేశం నిలుస్తుంది. చాలా మంది బూత్ ఇంచార్జ్‌లు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, యూనిట్ ఇంచార్జ్‌లు, గ్రామ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులకు రాష్ట్ర స్థాయి పదవులు ఇచ్చాము. రానున్న రోజుల్లోనూ మరిన్ని పదవులు ఇస్తాము. గత 5 ఏళ్లు పార్టీ కార్యక్రమాల నిర్వహణలో, మెంబర్ షిప్ కార్యక్రమంలో, పార్టీ నిర్దేశించిన ఇతర లక్ష్యాలను చేరుకున్న వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చాం. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే ఎక్కడో మారుమూల గ్రామంలో ఉన్నవారికీ పదవి లభిస్తుందనేది నేటి ఈ పోస్టుల ద్వారా మరోసారి అందరికీ అర్థం అయ్యింది. మీకు పదవులు వచ్చాయి. మీతో పాటు ఇంకా చాలా మంది పార్టీ కోసం శ్రమించారు. పనిచేసిన వారికి న్యాయం చేసే క్రమంలో జరిగిన తొలి ఎంపికల్లో మీరు అవకాశం పొందారు. రానున్న రోజుల్లో ఇతరులకు కూడా తగిన విధంగా అవకాశాలు కల్పించి, గౌరవిస్తాం. ఇంకా చాలా మందికి ఆయా కార్పొరేషన్ ల డైరెక్టర్లుగా, ఇతర పదవులు ఇస్తాం" అని ముఖ్యమంత్రి అన్నారు. పదవులు వచ్చిన నాయకులు, యువత రెండేళ్ల పదవీ కాలాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకుని ప్రజల కోసం నిజాయితీగా, కష్టపడి పనిచేయడం ద్వారా రానున్న రోజుల్లో రాజకీయంగా మరింత ఎదగడానికి ఆస్కారం ఏర్పడుతుంది అని చంద్రబాబునాయుడు అన్నారు. సింపుల్ గవర్నమెంట్%ా% ఎఫెక్టివ్ గవర్నెన్స్ అనే మన నినాదాన్ని గుర్తుపెట్టుకుని ప్రజలతో మమేకమై పనిచేయాలని పదవులు పొందిన వారికి సీఎం సూచించారు. పదవులు వచ్చిన వారు ప్రజలతో మరింత సౌమ్యంగా, గౌరవంగా ఉండాలని%ా% ఎక్కడా పదవీ అహంకారం, హడావుడి అనేది కనిపించకూడదని%ా% అప్పుడే ప్రభుత్వంతో పాటు మీకూ మంచి పేరు వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించారు.

# అడవుల రక్షణకు అటవీశాఖ అధికారులకు పూర్తి స్వేచ్ఛనిస్తున్నాం: పవన్ కల్యాణ్

**-గుంటూరులో అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ పర్యటన**
**-అరణ్య భవన్ లో అమరుల సంస్మరణ సభకు హాజరు**
**-అమరుల త్యాగాలను ఎప్పటికీ మర్చిపోరాదని వెల్లడి**

ఏపీ డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ నేడు గుంటూరులో పర్యటించారు. గుంటూరు అరణ్య భవన్ లో జరిగిన అటవీశాఖ అమరవీరుల సంస్మరణ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ, అటవీ అమరులకు స్తూపాలు నిర్మించి నివాళులు అర్పిద్దామని పిలుపునిచ్చారు. విధినిర్వహణలో 23 మంది సిబ్బంది ప్రాణాలు కోల్పోయారని వెల్లడించారు. వారిలో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు సిబ్బంది ఉన్నారని తెలిపారు. అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మర్చిపోకూడదని అన్నారు. అటవీ శాఖల బ్లాక్ లకు అమరుల పేర్లు పెట్టాలని పవన్ కల్యాణ్ సూచించారు. అటవీ శాఖకు సంపూర్ణ మద్దతు అందిస్తామని చెప్పారు. తాను అటవీశాఖ తీసుకోవడానికి... అమరవీరుడు పందిళ్లపల్లి శ్రీనివాస్ స్ఫూర్తి అని వెల్లడించారు. అటవీశాఖ కోసం రూ.5 కోట్ల విరాళం సేకరించి ఇస్తానని పేర్కొన్నారు. స్మగ్లర్ల నుంచి అడవుల రక్షణకు ఎలాంటి సహాయ సహకారాలనైనా అందిస్తామని తెలిపారు. అడవుల రక్షణకు అటవీ అధికారులకు పూర్తి స్వేచ్ఛనిస్తున్నామని చెప్పారు. అటవీశాఖలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా పవన్ పలు రాజకీయ వ్యాఖ్యలు కూడా చేశారు. "మాది మంచి ప్రభుత్వమే కానీ, మెతక ప్రభుత్వం కాదు. ఐపీఎస్ అధికారులను బెదిరించాలని చూస్తే సుమోటోగా కేసులు పెడతాం. అధికారుల మీద చిన్న గాటు పడినా చూస్తూ ఊరుకోం. గతంలో అధికారులను స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకున్నారు. మహిళల భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. వైఎస్ షర్మిల అడిగితే భద్రత కల్పిస్తాం. గంజాయిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం" అని పవన్ కల్యాణ్ వివరించారు.

# లూటీ చేసిన సొమ్ములు కక్కిస్తాం

న్యూఢిల్లీ: కాంగ్రెస్-జేఎంఎం కూటమిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిప్పులు చెరిగారు. ఇసుక మైనింగ్‌లో కోట్లాది రూపాయలను నేతలు (%జీవీవీ%) దోచుకున్నారని, వారి వద్ద కుప్పలుతెప్పలుగా నోట్ల కట్టలు బయటపడ్డాయని చెప్పారు. ఈ దోచుకున్న సొమ్మంతా ప్రజల సొమ్ము కాదా? అని ప్రశ్నించారు. ఆ సొమ్మంతా రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కక్కిస్తామని, అవినీతిపరులను కఠినంగా శిక్షిస్తామనని హామీ ఇచ్చారు. ఈ పోరాటాన్ని కోర్టుల ముందుంచుతామని, మీ సొమ్ము మీకే వెచ్చిస్తామని స్పష్టం చేశారు. జార్?ండ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బొకారోలో ఆదివారంనాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని ప్రసంగిస్తూ, ప్రజల ఉత్సాహం చూస్తుంటే జార్?ండ్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు తథ్యమని తాను భరోసాగా చెబుతున్నానని అన్నారు.

## కలిసి ఉంటేనే...

కాంగ్రెస్-జేఎంఎం కూటమి ఓబీసీల ఐక్యతను విచ్ఛిన్నం చేయాలని చేస్తోందని, ఉపకులాలను ఉసిగొలుపుతోందని మోదీ ఆరోపించారు. ఛోటానగర్ ప్రాంతంలో 125 ఓబీసీ ఉప కులాలు ఉన్నాయన్నారు. అంతా కలిసి ఉంటేనే అందరికీ క్షేమమని అన్నారు. 2004 నుంచి 2014 వరకూ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, సోనియాగాంధీ దీనికి సారథ్యం వహించారని గుర్తుచేస్తూ, పదేళ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం 80,000 కోట్లు జార్?ండ్‌కు కేటాయించిందని చెప్పారు. 2014లో మోదీకి కేంద్రంలో సేవ చేసే అవకాశం ఇచ్చిన తర్వాత గత పదేళ్లలో జార్?ండ్‌కు రూ.3 లక్షల కోట్లకు పైగా కేటాయించామని చెప్పారు. జార్?ండ్‌ను తామే ఏర్పాటు చేశామని, ఎక్కువ నిధులిచ్చాయమని, జార్?ండ్ అభివృద్ధి బాధ్యత తమ భుజస్కంధాలపై ఉందని చెప్పారు.

## ఒక్క బటన్ నొక్కితే చాలు...

ప్రజల సొమ్ము ప్రజలకే ఖర్చుపెట్టాలని, అతి ప్రజల హక్కు అని, వారికి పిల్లల భవిష్యత్తుకు సంబంధించిన హక్కు అని మోదీ అన్నారు. గతంలో కేంద్రం పంపిన నిధులు దారిమళ్లడం, అవినీతి చోటుచేసుకోవడం జరిగేదని, లూటీలు చేసే వాళ్లు ప్రతిచోట ఉన్నారని చెప్పారు. దీనిని అడ్డుకునేందుకే టెక్నాలజీని తెచ్చామని, ఢిల్లీలో ఒక బటన్ నొక్కితే నిధులు లబ్ధిదారుల ఫోన్లకు నేరుగా జమ అవుతాయని చెప్పారు. అధునాతన బొకారో రైల్వే స్టేషన్?ను త్వరలోనే ప్రజలు చూస్తారని అన్నారు. కాగా, ర్యాలీ అనంతరం 5.30 గంటలకు ఓటీసీ గ్రౌండ్ నుంచి న్యూ మార్కెట్ చౌక్ వరకూ జరిగే రోడ్ షోలో మోదీ పాల్గొంటున్నారు. జార్?ండ్ అసెంబ్లీ ఎన్నికలు రెండు విడతలుగా నవంబర్ 13, నవంబర్ 20న జరుగనున్నారు. నవంబర్ 23న కౌంటింగ్ జరుగుతుంది.

# : మహారాష్ట్ర తదుపరి సీఎం షిండే కాదా?.. అమిత్‌షా ఏమన్నారంటే

ముంబై: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి ప్రభుత్వం తిరిగి గెలిస్తే పగ్గాలు చేపట్టే ముఖ్యమంత్రి ఎవరు? దీనిపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఆదివారంనాడిక్కడ ఎన్నికల మేనిఫెస్టో విడుదల అనంతరం మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. మహాయుతి ప్రభుత్వం పూర్తి మెజారిటీతో తిరిగి అధికారంలోకి వస్తుందని, ఎన్నికల అనంతరం భాగస్వామ్య పార్టీలు సమావేశమై తదుపరి ముఖ్యమంత్రి ఎవరనే దానిపై నిర్ణయం తీసుకుంటాయని చెప్పారు. భాగస్వా్య పార్టీలైన బీజేపీ, ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని శివసేన, ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ సారథ్యంలోని ఎన్‌సీపీ తమతమ మేనిఫెస్టోలను విడుదల చేశాయని, ఎన్నికల అనంతరం మూడు పార్టీలకు చెందిన మంత్రులతో కమిటీ ఏర్పాటు చేసి హామీల ప్రాధ్యాన్యతా క్రమాన్ని నిర్ధారిస్తుందని అమిత్‌షా తెలిపారు. ప్రస్తుతానికి ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేనే అని, ఎన్నికల అనంతరం మూడు పార్టీలు సమావేశమై సీఎంను నిర్ణయిస్తారని చెప్పారు. ఉద్ధవ్ థాకరే శివసేన, శరద్ పవార్ ఎన్‌సీపీ చీలిపోవడానికి కారణం వివరిస్తూ, ఏక్‌నాథ్ షిండేకు బదులుగా ఉద్ధవ్ థాకరే తన కుమారుడికి ప్రాధాన్యత నిచ్చారని, అజిత్ పవార్‌కు బదులు తన కుమార్తెకు శరద్ పవార్ ప్రాధాన్యతనిచ్చారని చెప్పారు. కుటుంబాలకు ప్రాధాన్యం ఇవ్వడం వల్లే ఆ పార్టీల్లో చీలిక వచ్చిందేకానీ, బీజేపీ కారణంకాదన్నారు. అన్నారు. కుటుంబ పాలనకు బీజేపీ వ్యతిరేకమని స్పష్టం చేశారు. రిజర్వేషన్లను బీజేపీ బలహీనపరుస్తోందంటూ విపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో ఎంతమాత్రం నిజం లేదన్నారు. ఓబీసీలకు రిజర్వేషన్లను మోదీ ప్రభుత్వం కల్పించిందని, తాము రిజర్వేషన్లను పటిష్టం చేశామని చెప్పారు. కులాల పరంగా దేశాన్ని విడకొట్టేందుకే కాంగ్రెస్ కుల రాజకీయాలు పాల్పడుతోందని ఎద్దేవా చేశారు. ఎంవీఏ హయాంలో పెట్టుబడుల విషయంలో మహారాష్ట్ర వెనుకబడిందనే వాదనను అమిత్‌షా తోసిపుచ్చారు. ఎంవీఏ హయాంలో గత రెండేళ్లలో ఎఫ్‌డీఐల పరంగా రాష్ట్రం 4వ స్థానంలో ఉందని, అత్యధిక ఎఫ్‌డీఐలు రాష్ట్రానికి వచ్చాయని చెప్పారు.

# మాస్కోపై 34 డ్రోన్లతో దాడి చేసిన ఉక్రెయిన్

హైదరాబాద్ : రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో గత కొన్నిరోజులుగా ఇరు దేశాలు పరస్పరం డ్రోన్ల దాడులు చేసుకుంటున్నాయి. తాజాగా, ఉక్రెయిన్ ఏకంగా 34 డ్రోన్లతో రష్యా రాజధాని మాస్కో నగరంపై దాడి చేసింది. అయితే, ఉక్రెయిన్ డ్రోన్లను కూల్చివేశామని రష్యా సైన్యం ప్రకటించింది. మాస్కో దిశగా వస్తున్న 34 డ్రోన్లను కూల్చివేశామని, ఇతర ప్రాంతాల్లో మరో 36 డ్రోన్లను కూల్చివేశామని వెల్లడించింది. ఉక్రెయిన్ డ్రోన్ దాడుల నేపథ్యంలో, మాస్కో నగరంలోని మూడు ఎయిర్ పోర్టులకు వచ్చే విమానాలను దారి మళ్లించారు. 2022లో యుద్ధం మొదలయ్యాక రష్యా రాజధానిపై ఉక్రెయిన్ జరిపిన దాడుల్లో ఇదే పెద్దది. కాగా, ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్ స్కీ స్పందిస్తూ%ా% రష్యా ఇటీవల తమ దేశంపై 145 డ్రోన్లతో దాడి చేసిందని ఆరోపించారు.

# ఓటరు నమోదుకు 284 దరఖాస్తులు: కమిషనర్

ఓటరు నమోదును పరిశీలిస్తున్న కమిషనర్ రవీంద్రబాబు

కర్నూలు న్యూసిటీ, నవంబరు 10: నియోజకవర్గం లోని 258 పోలింగ్ కేంద్రాల వద్ద శని, ఆదివారాల్లో నిర్వహించిన ప్రత్యేక ఓటరు నమోదుకు 284 దరఖాస్తులు వచ్చినట్లు నగర పాలక కమిషనర్, కర్నూలు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్.రవీంద్ర బాబు అన్నారు. ఆదివారం కేవీఆర్ జూనియర్ కళాశాల, మున్సిపల్ ప్రైమరీ స్కూల్, మున్సిపల్ ఉర్దూ ప్రైమరీ స్కూల్, రోజా స్ట్రీట్, ప్రకాష్‌నగర్ మున్సిపల్ హై స్కూల్, నరసింహారెడ్డినగర్, కప్పల్‌నగర్, లేబర్ కాలనీ, వెంకటరమణ కాలనీ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాలను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని 258 పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు ఏర్పాటు చేయగా.. కొత్త ఓటు నమోదుకు సంబంధించి ఫారం-6కు 73, మృతిచెందిన మరో పోలింగ్ కేంద్రానికి ఓటు మార్పు వంటి కారణాలతో ఓటు తొలగింపునకు సంబంధించి ఫారం-7కు 62, పేరు, చిరునామా తదదితర వివరాల మార్పునకు సంబంధించి ఫారం-8 149 దరఖాస్తులు వచ్చాయన్నారు. కొత్త ఓటు నమోదు, వివరాల మార్పు, తొలగింపునకు వంటి సేవలకు ఈ నెల 28వ తేదీ వరకు గడువు ఉందని, ఎన్నికల సంఘం వెబ్‌సైట్ లేదా స్థానిక బీఎల్వోల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో తహసీ ల్దార్ వెంకటలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న పాల్గొన్నారు.

## ఐదుగురు ఐఏఎస్ ఆఫీసర్ల బదిలీ.. రోనాల్డ్ రోస్‌కు కీలక పోస్టింగ్!

విజయవాడ: ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేయడంతో పాటు మరికొంతమందికి పోస్టింగ్‌లు ఇచ్చింది. ముఖ్యంగా తెలంగాణ నుంచి ఏపీ కేడర్‌కు వెళ్లిన సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ రోనాల్డ్ రోస్‌కు ఆర్థిక శాఖ కార్యదర్శిగా పోస్టింగ్ ఇచ్చింది. ఈ మేరకు సీఎస్ నీరభ్‌కుమార్ ఆదివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ సెక్రటరీగా కె.కన్నబాబును ఏపీ ప్రభుత్వం బదిలీ చేసింది. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీగా అనిల్‌కుమార్ రెడ్డిని నియమించింది. కార్మిక శాఖ, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ అదనపు కార్యదర్శిగా గంధం చంద్రుడిని నియమించింది. అలాగే వ్యవసాయ, సహకార శాఖ డిప్యూటీ సెక్రటరీగా డి.హరితకు పోస్టింగ్ ఇచ్చింది.

# కారా మాస్టారి కథ కాని కథ



'కుట్ర' కథకి ఒక విశిష్టత ఉంది. కాళీపట్నం రామారావు కథా ప్రపంచంలో మొదటి దశ 1948లో 'ప్లాటుఫారమో' అన్న కథతో మొదలై 1955లో రాసిన 'అశిక్ష%-%-అవిద్య' అన్న కథతో ముగు స్తుంది. 1956 నుంచి 1963 వరకు మాస్టారు కథ రాయలేదు. మళ్లీ 1964 నుంచి 1972 వరకు, అనగా 'తీర్పు' కథతో మొదలుపెట్టి 'కుట్ర' కథ వరకు, 16 కథలు రాసేరు. ఇది రెండో దశ. చాలా పరిణతి చెందిన కథలు ఈ దశలో వచ్చాయి. పీడితుల పక్షం తీసుకుంటూ, రాజకీయ సామాజిక ఆర్థిక అంశాలను చర్చించే కథలు ఈ రెండో దశ లోనే ప్రధానంగా వచ్చాయి. 'యజ్ఞం' లాంటి గొప్ప కథ కూడా ఈ దశలోదే. ఈ దశలో వచ్చిన కథల్లో చివరి కథే 'కుట్ర'. కారా మాస్టారు తన దృక్పథాన్ని చాలా స్పష్టంగా సూటిగా ప్రకటించిన కథ ఇది. అందుకే 'కుట్ర' కథని గురించి ప్రముఖ కథ, నవల విమ ర్శకులు వల్లంపాటి వెంకట సుబ్బయ్య ఇలా అంటారు-%-% "తాను ఇన్ని కథలు రాసినా తన ప్రాపంచిక దృక్పథం అతి గోప్యంగా ఉండిపోయిందేమో, పాఠకులకు అందలేదేమో అన్న సంశయంతో కాబోలు 'కుట్ర' అన్న కథ కాని కథను రాసి రచన మానేశాడు. 'కుట్ర' కథేనా, అందులో కథాంగాలు ఉండవలసిన చోట, ఉండ వలసిన తీరులో ఉన్నాయా అని ఆలోచించి ప్రయోజనం లేదు. 'కుట్ర' కథగా ప్రారంభమై రచయిత మానసిక అలసత్వం వల్లనో, అసమర్థత వల్లనో అలా ఉపన్యాసంలా అయిపోలేదు. ఇప్పుడు ఉన్నదే రచయిత ఎంచుకున్న రూపం. కాబట్టి మనం అందులోని భావజాలానికి, ప్రాపంచిక దృక్పథానికే ప్రాధాన్యత ఇచ్చి ఆలనిబద్ధుడైన కథకుడు కారా. ఈ మాట నేను ఎందుకంటున్నా నంటే 1972లో మాస్టారు ఈ 'కుట్ర' కథను రాసేరు. 1970-%-%76 మధ్య విచారణ జరిగి 140 మంది ముద్దాయిలు, 897 మంది సాక్షులు ఉన్న, ప్రపంచంలోనే అతిపెద్ద కేసైన, పార్వతీపురం కుట్ర కేసు ఈ కథకు భూమిక. అక్కడ నుంచి మొదలుపెట్టి%-% కుట్ర అని అసలు దేనిని అంటారో, కుట్ర ఎక్కడ జరిగిందో జరుగుతున్నదో విశదపరిచే ఎత్తుకు ఎదిగింది ఈ కథ. కారా మాస్టారు 1972 నుంచి 1992 వరకు మరొక్క కథ రాయలేదు. 1972 తర్వాత శ్రీకాకుళ గిరిజన విప్లవోద్యమం సెట్ బ్యాక్‌కి గురైన తర్వాత ఇరవై ఏళ్ల పాటు మాస్టారి నుంచి కథ రాలేదు. మాస్టారు- విప్లవోద్యమ కాలంతో ఎంతగా పెన వేసుకుపోయారన్నది ఈ సెట్ బ్యాక్‌ని గమనంలో ఉంచుకుని మనం ఒక నిర్ధారణకు రావొచ్చు. తర్వాత 1992 అక్టోబర్‌లో 'రచన' సచిత్ర మాసపత్రికలో 'సంకల్పం' అనే కథ అచ్చైంది. తర్వాత 2006లో శ్రీకాకుళ సాహితి మిత్రులు తెచ్చిన 'జంఝావతి కథల సంకలనం'లో వచ్చిన 'అన్నెమ్మ నాయురాలు' కథే కారా మాస్టారి చివరి కథ. 1970 నాటి తిరుగుబాటు ఆలోచనలు నిర్మించుకున్న చరిత్రకు సాక్షీభూతం 'కుట్ర' కథ. అక్షరాలా 897మంది సాక్షుల సమక్షంలో, 140మంది ప్రభుత్వాన్ని కూల్చేసే కుట్రని పన్నారని ప్రభుత్వం ఆరోపణ చేసిన నేపథ్యంలో, ప్రభుత్వాన్ని బోనులో నిలబెట్టిన విస్పష్ట కథగా 'కుట్ర'ని పేర్కొనవచ్చు. ఈ కథలో కుట్ర నిజస్వరూపాన్ని చెప్తారు కాళీపట్నం. రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నట్టు భ్రమింప చేస్తూ- పెట్టుబడి దారులు దోపిడీ విధానాలను అమలు చేసే క్రమాన్ని ఇందులో చెబుతారు. ఆ కథాకాలంలో మొదలైన దోపిడీ ఇప్పుడు ఎంత లోతులకు చొరబడిందో మనకు తెలిసిందే. సంపద కేంద్రీకరణ తీరు కళ్ల ముందు కనిపిస్తున్నదే. ఆ విధంగా వర్తమానానికి అనువర్తించబడ్డ కథ 'కుట్ర'. వాస్తవ దోపిడీ వాతావరణ నిజస్థితిని డొక్క చింపి చూపెట్టిన కథ 'కుట్ర'. "పట్నంలోయేదో కేసౌతోందట-యిన్నావా?" అని ఇద్దరు స్నేహితుల మధ్య సంభాషణతో మొదలౌతుంది కథ. "దగ్గిర దగ్గిర నూటేభై మంది ముద్దాయిలూ.. వెయ్యిమంది సాక్షులూ..." ఈ మాటలతో వారు పార్వతీపురం కుట్రకేసు గురించే మాట్లాడుకుంటున్నారని మనకు రూఢీ అవుతుంది. ఇద్దరు స్నేహితుల్లో ఒకరంటారు. "కుట్రంటే%-% ఇద్దరో ముగ్గురో మధ్య రహస్యంగా ఏదైనా జరిగితే అది కుట్ర. నూర్నూటేభైమంది జనమేటి, ఆళ్ళ పక్షాన కాదు, నీ పక్షాన పలకడానికొచ్చినోళ్ళే వెయ్యిమంది సాక్షులు! అంత సాక్షింలో జరిగిందీ అంటే అది పబ్లిగ్గా జరిగిందన్నమాట. అలాటిది ఏటన్నా కావచ్చు గాని కుట్రనడానికి మాత్రం కాదు. నన్నడిగితే దాన్ని కుట్రనడమే ఓ పెద్ద కుట్రంటాను. ఏటి%-% తిరుగుబాటనడానికి నీకు నామోషీ దేనికి?'ఈ సంభాషణ నుంచి కథ నెమ్మదిగా కథకుడి వద్దకు వెళ్లి, దేశ రాజకీయార్థిక అవగాహన లోంచి, దృక్పథ చైతన్యం లోంచి ఒక మోనోలాగ్‌లా, ఒక ఉపన్యాసంలా నడుస్తుంది. అసలు కుట్ర ఏదో తేటపరుస్తుంది కాబట్టి కథ అనుకున్న గమ్యాన్నే చేరింది. కారా రాసిన ప్రధానమైన కొన్ని కథల్లాగే ఈ కథ కూడా వర్గదృష్టి ఉన్న కథే. కథలో ఒక దగ్గర%-%- "నన్నడిగితే కుట్రనదగ్గదేదేనా జరిగితే రాజ్యాంగం రాసినకాడే జరిగుండాల. పంచవర్ష ప్రణాళికలు ఏసిన్నాడు డెఫినెట్‌గా జరిగింది. జరిగిందనడానికి దాఖలాలున్నాయి- మన కళ్ళముందే. అసలు కుట్ర అది," అంటుంది కథ చెప్తున్న పాత్ర. ఇది రచయిత దృక్కోణంగా మనకు తెలియకనే తెలుస్తుంది. %ఈ కథ వర్తమానంలో ఏఏ కోణాలకు వర్తిస్తుంది? అని ప్రశ్న వేసుకుంటే%-% ఈ కథ 1972 లో అచ్చయింది, పార్వతీపురం కుట్ర కేసు 1976లో ముగిసింది, ఇప్పుడు మనం 2024లో ఉన్నాం%-% ఈ ఏభై ఏళ్లలో దేశం మొత్తం మీద ఎన్నో అబద్ధాల కుట్ర కేసులను చూస్తున్నాం. అందుకు సాయిబాబా కేసు ఒక పెద్ద ఉదాహరణ. మతం గురించి కూడా కథ లోని పాత్ర మాట్లాడుతుంది. ఇది కూడా వర్తమానానికి వర్తించేదే. ఇది%-% ఈ కథ ద్వారా తక్షణం చర్చించాల్సిన కొత్తకోణం అని ఇప్పటి మతోన్మాద సందర్భంలో నేను అనుకుంటున్నాను. కథ లోనే ఆ చర్చకు ఆస్కారం ఉంది కూడా. మన దేశానిది కేపిటలిస్టు ఎకానమీనా, సోషలిస్టు ఎకానమీనా అని చర్చ లాంటిది ఒకటి పెడతాడు ఈ కథలోని పాత్ర ద్వారా రచయిత. ప్రభుత్వం చేసే ట్రిక్కుని బయటపెడతాడు. ఆ ట్రిక్కు ఇలా వుంటుంది: "మొదట్నుండీ మన నాయకుల ఆలోచనా ధోరణీ, జాతికి ఆళ్ళు నేర్పి పెట్టిన ఆలోచనా పద్ధతీ, ఒకటుంది గదా! మాటొరసకి%-% బ్రిటిష్ వాళ్ళు మన మిత్రులా? కాదు కాదు. అయితే శత్రువులా? అబ్బెబ్బే ఎంత మాత్రం కాదు. హిందూ మతాచారాలు మంచివా చెడ్డవా? చెడ్డవే చెడ్డవే. కాని వాటిల్లో మూఢత్వాన్ని తొలగిస్తే, ప్రపంచం మొత్తం మీద ఆ మత విశ్వాసమంత గొప్పది మరింకోటి లేదు."ఇక్కడ మతానికి సంబంధించిన మాటలు- వర్తమాన సందర్భానికి అనువర్తించుకోదగ్గవే. కథ లోని ఈ పాయింట్ ప్రస్తుతం చర్చించదగ్గ పాయింట్ అని అనుకుంటున్నాను.

## అందరితో సమన్వయం చేసుకోని పార్టీని ముందుకు నడిపిస్తా సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి.



కార్యకర్తలు ఎవరు అధైరా పడవలసిన అవసరం లేదు.
ఏ ఒక్క కార్యకర్త వదులుకోవటానికి నేను సిద్ధంగా లేను.
కేసులు పెట్టి మిమ్మల్ని భయపెడితే మీ అండగా నేనుంటా.
ఏ ఒక కార్యకర్త కూడా తప్పు చేయొద్దు.
న్యాయం మీ వైపు ఉంటే నేను ఎక్కడవరకైనా వస్తా మీతో.
పార్టీని బలోపేతం చేయండి.

అక్షర విజేత మంగళగిరి...!

సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి(%ణు=%) పెదవడ్లపూడి గ్రామ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటుచేశారు. కూటమి ప్రభుత్వం వచ్చినా తరువాత గ్రామంలోని వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులను, కార్యకర్తలు ఇబ్బందికి గురిచేసున్నారుని అనేక ఇబ్బందిలు ఎదుర్కొంటున్నామని కార్యకర్తలు, నాయకులు తెలియజేయగా సమన్వయకర్త వేమారెడ్డి(%ణు=%) మాట్లాడుతూ. కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దు అని ప్రతి కార్యకర్తకు నేను అండగా ఉంటానని ఈ కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులకి భయపడాల్సిన అవసరం లేదని. సోషల్ మీడియాలో వ్యక్తిగత విమర్శలు చేయొద్దని తప్పు మీ వైపు లేకపోతే మీ కోసం నేను ఎంత దూరమైనా వస్తాను ఏ ఒక్క కార్యకర్త కూడా తప్పు చేయవద్దని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మంగళగిరి నియోజకవర్గంలో బలోపేతం చేయాలని. ఏ ఒక్క కార్యకర్తను వదులుకోవటానికి నేను సిద్ధంగా లేనని పార్టీకి అందరూ కావాలి అందరితో సమన్వయం చేసుకొని పార్టీని ముందుకు నడిపిస్తాను...

## మెడికల్ హబ్ గా నరసరావుపేట అభివృద్ధి.లావు శ్రీకృష్ణదేవరాయలు.



నరసరావుపేటలో సుప్రజ హాస్పిటల్,
అర్పిత ఫెటల్ మెడిసిన్ సెంటర్ ప్రారంభోత్సవం.

అక్షర విజేత నరసరావుపేట

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట మెడికల్ హబ్ గా అభివృద్ధి చెందుతొందని టిడిపి పార్లమెంటరీ పార్టీ నేత, నర్సాపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. అన్ని అధునాతన సదుపాయాలతో ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందేలా హాస్పిటల్స్ ఓపెన్ కావడం సంతోషంగా ఉందన్నారు. ఈరోజు నరసరావుపేట టౌన్, రావిపాడు రోడ్ లో,, సుప్రజ హాస్పిటల్, అరండల్ పేటలో,అర్పిత ఫెటల్ మెడిసిన్ సెంటర్ ప్రారంభోత్సవంలో ఎంపీ పాల్గొన్నారు. ఒకవైపు పిడుగురాళ్లలో ప్రభుత్వ మెడికల్ ఆసుపత్రి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఇది పల్నాడు ప్రజలకు వరంగా మారనుందని అన్నారు. మరోవైపు హైవేలు కూడా అభివృద్ధి చెందుతున్నాయని, దీనితో పల్నాడు ప్రజలకు మంచి రోజులు రానున్నాయని పేర్కొన్నారు.

## నామినేటెడ్ పదవుల్లో జనసేన కి తగిన ప్రాధాన్యత.

జనసేన పార్టీ విధేయులకు పెద్దపీట.జనసేన పార్టీ నియోజకవర్గ యువ నాయకులు మండలనేని చరణ్ తేజ.
పదవులు దక్కిన వారికి అభినందనలు తెలిపిన మండలనేని చరణ్ తేజ.



అక్షర విజేత చిలకలూరిపేట కూటమి ప్రభుత్వంలో జనసేన కు నామినేటెడ్ పదవుల్లో సరైన ప్రాతినిధ్యం లభించిందని జనసేన పార్టీ నియోజకవర్గ యువ నాయకులు మండలనేని చరణ్ తేజ అన్నారు. ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో జనసేన పార్టీకి తగిన ప్రాధాన్యత లభించిందని ఆదివారం ఆయన కార్యాలయలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో హర్షం వ్యక్తం చేశారు. ప్రకటించిన 59 పోస్టుల్లో 10 పోస్టుల్ని మిత్రపక్షం జనసేనకు కేటాయించారని చరణ్ తేజ తెలిపారు. జనసేనకు కేటాయించిన పదవులు పొందిన వారందరూ జనసేనలో ఆరంభం నుంచి పనిచేస్తున్నవారు, పార్టీకి విధేయులుగా ఉన్న వారే ఉన్నారని పేర్కొన్నారు.

# చేనేతలను అన్ని విధాల ఆదుకుంటాం





-కొలనుకొండలో పద్మశాలి భవన్ కు శంకుస్థాపన చేసిన మంత్రి నారా లోకేష్

అక్షర విజేత మంగళగిరి...

కూటమి ప్రభుత్వంలో చేనేతలను అన్ని విధాల ఆదుకుంటామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి-విజయవాడ బైపాస్ లోని కొలనుకొండ సమీపంలో పద్మశాలీ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్(%ూ×ఔూ%) ఆధ్వర్యంలో చేపడుతున్న నూతన పద్మశాలీ భవన్ శంకుస్థాపన కార్యక్రమానికి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పద్మశాలీ భవన్ కు శంకుస్థాపన చేశారు. పద్మశాలీ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ కేంద్ర కమిటీ అధ్యక్షులు స్వర్గం పుల్లారావు దంపతులు పూజా కార్యక్రమం నిర్వహించారు. శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి నారా లోకేష్ కు పీఐడబ్ల్యూఏ సభ్యులు, కూటమి నేతలు, కార్యకర్తలు మంగళవాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. 17 ఏళ్ల క్రితం విజయవాడలో ప్రారంభమైన పద్మశాలి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్.. రాష్ట్రవ్యాప్తంగా వివిధ సేవా కార్యక్రమల ద్వారా చేనేత కుటుంబాలకు అండగా నిలుస్తోంది. పేద విద్యార్థులు, చేనేత కుటుంబాలకు దాదాపు మూడు కోట్లకు పైగా సహాయ సహకారాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. మంగళగిరిలో అంతర్జాతీయ ప్రమాణాలతో వీవర్స్ శాల ఏర్పాటుచేసి చేనేత కుటుంబాలకు అండగా నిలిచామన్నారు. చేనేత మహిళలకు పెద్దఎత్తున ఆధునిక రాట్నాలను పంపిణీ చేశామని తెలిపారు. పీఐడబ్ల్యూఏ చేపడుతున్న కార్యక్రమాలు, నూతన పద్మశాలీ భవన్ నిర్మాణానికి సంబంధించిన వివరాలను ఈ సందర్భంగా లోకేష్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం అందరితో కలిసి ఫోటోలు దిగారు.

# స్థానికులు పిర్యాదు చేసారుపోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

- అక్షర విజేత వార్తకు స్పందించి పోలీసులకు పిర్యాదు చేసిన స్థానికులు





అక్షర విజేత గోపాలపట్నం::

పద్దెనిమిది సంవత్సరాల నర్సింగ్ చేస్తున్న అమ్మాయి బలవన్మరణానికి పాల్పడింది,అందరితొ కలివిడిగా ఉండే అమ్మాయి బలవన్మరణానికి పాల్పడింది అంటే నమ్మశక్యం కాని స్తానికులు బందువులు లేదా ఇరుగు పొరుగు వాల్లెవరైనా పిర్యాదు చేస్తె దర్యాప్తు చేస్తామంటున్న పోలీసులమాటలకు స్పందించి ఈ అమ్మాయి మృతి అనుమానాస్పదం అటూ స్తానికులు సామాజిక మాద్యమాలద్వారా పోలీస్ ఉన్నతాధికారులకు పిర్యాదు చేయటం తొ స్పందించిన ఉన్నతాధికారులు విషయం గోపాలపట్నం పోలీసులకు తెలియడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు, వివరాలు లోకి వెలితె గ్రేటర్ విశాఖ 89వ వార్డు కొత్తపాలెం పరిధి నాగేంద్ర కాలనీ కమ్యునిటీ హాలు దగ్గర లొ అన్న వదిన సంరక్షణ లొ ఉంటున్న భాగ్య అనె నర్సింగ్ చదువుతున్న యువతి బలవన్మరణానికి పాల్పడగా ఇరుగు పొరుగు వాల్లకుగాని బందువులకు గాని కడసారి చూసేందుకు కూడా అవకాశం లేకుండా హుటాహుటిన మృత దేహాన్ని స్మసానవాటికకు తరలించి పెట్రోలు తొ దహనం చేయాల్సిన అవసరం ఏంటని స్తానికులు చర్చించు కోవడం తొ ఇదె విషయాన్ని స్తానిక పోలీస్ స్టేషన్ ఎస్ ఐ రామకృష్ణ ను స్తానికులు పైవిధంగా చర్చించుకుంటున్నారు అంటూ అక్షర విజేత వివరణ అడుగగా ఎవరైనా బందువులు గాని స్తానికులు గాని పిర్యాదు చేస్తె దర్యాప్తు చెస్తామన్న విషయం అక్షర విజేత లొ వార్తగా రావటంతొ స్పందించిన స్తానికులు సామాజిక మాద్యమాలద్వారా పోలీస్ ఉన్నతాధికారులకు పిర్యాదు చేయడంతొ ఎసిపి అన్నెపు నర్సింగరావు రావు ఆదేశాల మేరకు గోపాలపట్నం సిఐ ఆద్వర్యంలో ఎస్ఐ రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు,ఈ సందర్భంగా ఆదివారం ఉదయం ఎసిపి అన్నెపు నర్సింగరావు సంఘటనా స్థలానికి చేరుకుని పరిసరాలను పరిశీలించి,స్తానికులను, మృతురాలి స్నేహితులను విచారించారు, అమ్మాయి చనిపోయిందా లేక చంపేసారా చంపేస్తె ఎందుకు చంపేసారు అన్న కోణంలో విచారణ చేపడుతున్నామని ఎసిపి తెలిపారు,ఏదేమయిన నిజానిజాలను వెలికి తీసి చనిపోయిన అమ్మాయి కి తగు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## పుష్పాలంకరణ వేడుకకుహాజరై నా మాజీ మంత్రివర్యులు చిలకలూరిపేటశాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు



అక్షర విజేత చిలకలూరిపేట :

చిలకలూరిపేట పట్టణంలోని, ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు జరుగుచున్న మద్ది శివరామకృష్ణ కుమార్తె పుష్పాలంకరణ వేడుకకు హాజరై, ఆ చిన్నారిని ఆశీర్వదించిన మాజీ మంత్రివర్యులు, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు...

## క్రిస్టల్ఓవర్సీస్ కన్సల్టెన్సీ వారి 7 బ్రాంచ్ కి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రివర్యులు చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు



అక్షర విజేత చిలకలూరిపేట :

చిలకలూరిపేట పట్టణంలోని, గాంధిపేట నందు నూతనంగా ఏర్పాటుచేసిన క్రిస్టల్ ఓవర్సీస్ కన్సల్టెన్సీ వారి 7 బ్రాంచ్ ని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన మాజి మంత్రివర్యులు, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు .

# కోటప్పకొండలో శ్రీకృష్ణదేవరాయలు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో..నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు







**అక్షర విజేత నరసరావుపేట**

శ్రీకృష్ణదేవరాయలు వారంటే పరిపాలన దక్షుడే కాదు.. సకల కళా వల్లభుడులి-వారు ప్రతి తరానికి స్పూర్తిదాయకమే

-దేవాలయాల అభివృద్ధిలో చూపిన కళ ప్రపంచ స్థాయిలో నిలిచింది

-మహనీయుల నుండి చూడాల్సింది కులమో మతమో కాదు.. వారు సాధించిన ఘన కీర్తి-కోటప్పకొండలో శ్రీకృష్ణదేవరాయలు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో..నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు

గొప్ప ఘన కీర్తిని సాధించిన రాజు శ్రీకృష్ణదేవరాయలు అంటే యుద్ధ వీరుడు, పరిపాలన దక్షుడే కాదు.. సకల కళా వల్లభుడు అని.. ఆయన ప్రతి తరానికి స్పూర్తిదాయకమని టిడిపి పార్లమెంటరీ పార్టీ నేత, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు. కోటప్పకొండ వద్ద, శ్రీకృష్ణదేవరాయ ట్రస్ట్, కాపు అన్నదాన సత్రం వారు ఏర్పాటుచేసిన.. శ్రీకృష్ణదేవరాయలు విగ్రహాన్ని లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు ప్రారంభించారు. దేవాలయాల అభివృద్ధిలోశ్రీకృష్ణదేవరాయలు వారు చూపిన కళ ప్రపంచ స్థాయిలో నిలిచిపోయిందన్నారు. తిరుపతి, శ్రీ కాళహస్తి పుణ్యక్షేత్రాలు అభివృద్ధి చెందింది శ్రీకృష్ణదేవరాయలు కాలంలోనే అని పేర్కొన్నారు. హంపిని ఢీకొట్టే కళా ప్రపంచంలోనే లేదనేది ఒక నానుడి అని పేర్కొన్నారు. కవి హృదయం కూడా ఉందని అన్నారు. అంతటి మహోన్నత వ్యక్తి పేరును తనకు పెట్టడానికి గల కారణం.. వారిలోని కలలు సిద్ధించాలని తన తండ్రి ఏరి కోరి ఈ పేరును పెట్టారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామాలు అభివృద్ధి చేయడంలో కూడా ఆయనకు ప్రత్యేక ముద్ర ఉందని, చెరువులు కాలువలు తీయడంలో.. ఆయన చూపిన పనితనం ఇప్పటికీ చెరగనిదని అన్నారు. ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపడేందుకు ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు. మహనీయులు, నాయకులు నుండి చూడాల్సింది.. ఒక కులమో, మతమో కాదని.. వారు సాధించిన ఘన కీర్తి, పనితీరు అని పేర్కొన్నారు. అదే భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు ని ఘనంగా సన్మానించారు.

### 14వ తేదీ పేట తాసిల్దార్

## కార్యాలయం వద్ద జరిగే ధర్నా జయప్రదం చేయండి

**అక్షర విజేత చిలకలూరిపేట**



రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సిపిఎం ప్రజా పోరు ప్రచార యాత్ర లో భాగంగా పట్టణంలోని 17వ వార్డు లో ఆదివారం అంకమ్మ చెట్టు వద్ద నుండి చీరాల రోడ్లో రెండు వైపు కరపత్రాలను సిపిఎం కార్యకర్తలు పంపిణీ చేశారు. వెంకట రెడ్డి నగర్, రాచముల నగరం, నేషనల్ కంపెనీ మీదగా పసుమర్రు బ్రిడ్జి వరకు ఇంటింటింకి కరపత్రాలు పంపిణీని చేశారు. సిపిఎం పట్టణ కన్వీనర్ పెరుబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాచుమల్ల నగరు రోడ్డు సైడ్ కాలవలు బాగు చేసి స్తంభాలు వేయాలన్నా రు.నిత్యవసర వస్తువుల రేట్లు తగ్గించాలని మహిళలపై జరిగే దాడులను అరికట్టాలని, 18 రకాల నిత్యవసర వస్తువులు డిపోల ద్వారా ఇవ్వాలని, నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని, విశాఖ ఉక్కు ప్రభుత్వ ఆధీనంలో ఉంచాలని, వృద్ధా పెన్షన్, కొత్త గా రేషన్ కార్డులు, ఇళ్లస్థలాలు ఉన్న వారికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని కో రుతూ నవంబర్ 14వ తేదీ ఉదయం 10 గంట. చిలకలూరిపేట తాసిల్దార్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చెయ్యలన్నారు ఈ కార్యక్రమంలో ఎస్.లూథర్,ఎస్. బాబు, పి. గణేష్ పాల్గొన్నారు.

### జగన్ అసెంబ్లీకి వెళ్లకపోవడం ప్రజాతీర్పు ను అగౌరవ

## పరచటమే రోడ్లపై డ్రామాలేయడం ప్రతిపక్ష పాత్ర కాదు !

**అసెంబ్లీకే వెళ్లని వారికి ఎమ్మెల్యే పదవులెందుకు..?**

**జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో -కన్వీనర్ పెంటేల బాలాజి**

**అక్షర విజేత చిలకలూరిపేట**



ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదని, మాట్లాడే అవకాశం ఉండదని కుంటి సాకులు చెబుతూ ప్రజా తీర్పును గౌరవించుకుండా అసెంబ్లీకి రావడం లేదని నిర్లజ్జగా వైసీపీ అధినేత జగన్ ప్రకటించటం అప్రజాస్వామికమని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో- కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు మొదటి 2014-19 కాలంలో కూడా జగన్ అదే తప్పు చేశారని గుర్తు చేశారు. ఎమ్మెల్యేలుగా ఉన్నవారికి కొన్ని బాధ్యతలు ఉంటాయన్నారు. చట్టసభ సభ్యుడిగా ప్రజలు ఎందుకు ఎన్నుకున్నారంటే.. చట్టసభలకు వెళ్లి చట్టాలు చేసే ప్రక్రియలో పాలు పంచుకోవడానికి.. ప్రజా సమస్యలపై చర్చించాటానికేనని . తమకేదో అక్కడ మైక్ ఇవ్వరని చెప్పి ఎగ్గొడితే అది ప్రజాద్రోహం అవుతుందన్నారు. . అసలు అసెంబ్లీకే వెళ్లని వారికి ఇక ఎమ్మెల్యే పదవితో పనేముంటుందని ప్రశ్నించారు. . అందరూ రాజీనామాలు చేసి మీడియా ముందు మాట్లాడుకోవచ్చుకదా అని ఎద్దేవా చేశారు. ఇటువంటి వారికి ఎమ్మెల్యే పదవులు అవసరం లేదన్నారు.

ప్రజాతీర్పును గౌరవించరా...?

చంద్రబాబుకు 23 మంది ఎమ్మెల్యేల్ని ఇచ్చినా ఆయన ప్రజాతీర్పును ఎప్పుడూ అగౌరవపర్చలేదని, అసెంబ్లీకి వెళ్లారని గుర్తు చేశారు. . అధికార మదంతో ఆయనను అవమానించినా, అందర్నీ సస్పెండ్ చేసి సభలో ఒక్కడ్నే ఉంచినా ధైర్యంగా నిలబడ్డారని బాలాజి వెల్లడించారు. రాజకీయాల్లో ఎలాంటి పదవులు వచ్చినా అది ప్రజల భిక్షని,. వారిచ్చిన. పాత్ర పోషించడానికి సిద్దంగా ఉంటేనే రాజకీయాల్లో ఉండాలన్నారు. ప్రతిపక్ష నేతగా జగన్ ప్రజల కోసం ఆయన పోరాడాల్సింది చాలా ఉందని. అలా కాకుండా పారిపోయి.. రోడ్ల మీద డ్రామాలు చేసి.అబద్దాలు చెప్పి ప్రజల్ని మోసం చేస్తానని అనుకుంటే ప్రజలు అమాయకులు కాదన్నారు. . అసెంబ్లీలో పోరాడకుండా రోడ్ల మీద డ్రామాలు వేస్తే అది పోరాటం ఎలా అవుతుందని ప్రశ్నించారు.

## క్రిస్టల్ ఓవర్సీస్ కన్సల్టెన్సీ ఆఫీస్ ను ప్రారంభించిన శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్



**అక్షర విజేత చిలకలూరిపేట**

విదేశాలలో విద్యనభ్యసించుటకు,ఉద్యోగ అవకాశములకు వీసాను ఏర్పాటు చేయుటలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మంచి పేరు ఘడించిన క్రిస్టల్ ఓవర్సీస్ కన్సల్టెన్సీ ఆఫీస్ వారి 7 బ్రాంచ్ ని మన చిలకలూరిపేట లోని గాంధీ పేటలో ఏర్పాటు చేసారు. ఈరోజు ఆ ఆఫీసును ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభోత్సవం చేసిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ వారికి సాదర స్వాగతం పలికిన శ్రీకాంత్ మందలపు,షమీర్, షేక్ రియాజ్ ,మద్దుకూరి సాంబశివరావు..తదితరులున్నారు



## పార్టీ నేతలు అందరూ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై దృష్టి పెట్టాలి, సభ్యత్వ నమోదులో చిలకలూరిపేటను అగ్ర స్థానంలో నిలపాలి - ప్రత్తిపాటి పుల్లారావు




**అక్షర విజేత చిలకలూరిపేట**

ఈ నెల 6వ తారీఖు వరకూ జరిగిన ఎమ్మెల్సీ ఓట్ల నమోదును నేతలు విజయవంతంగా చేపట్టారని, అదే స్ఫూర్తితో ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుపై దృష్టి సారించాలి అని ప్రత్తిపాటిపుల్లారావుతెలిపారు.నియోజకవర్గంలోని క్లస్టర్ అధ్యక్షులతో, మండల పార్టీ అధ్యక్షులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్క కార్యకర్త,నాయకుడు రానున్న 10 రోజులు అవిశ్రాంతంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని, సభ్యత్వం తీసుకున్న వారికి అందేటువంటి ప్రయోజనాలను ఇంటింటికీ తిరిగి వివరించి,పెద్ద ఎత్తున పార్టీ సభ్యత్వాలను పూర్తి చేయాలని నేతలకుదిశానిర్దేశంచేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , లోకేష్ బాబు మనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా పార్టీ శ్రేణులు పని చేసి,సభ్యత్వ నమోదులో రాష్ట్రంలో మన నియోజకవర్గాన్ని అగ్ర భాగంలో నిలపాలని ఆశాభావం వ్యక్తంచేశారు.సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి షేక్ కరిముల్లా, నియోజకవర్గ అబ్జర్వర్ ఉషా రాణి, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ ఎస్.ఎస్.సుభాని, పట్టణ అధ్యక్షుడు పఠాన్ సమద్ ఖాన్ మరియు క్లస్టర్ ఇన్చార్జిలు, మండలాల అద్యక్షులు పాల్గొనడం జరిగింది.

## వివాహిత పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం.

**అక్షర విజేత డి హిరేహల్**



అనంతపురం జిల్లా రాయదుర్గం తాలూకా డి హిరేహల్ మండలంలోని మురడి గ్రామంలో నివాసం ఉంటున్న శైలజ తన అక్క భర్త అయిన గంగాధర్ ను ఒక సం క్రిందట ప్రేమించి రెండో వివాహం చేసుకోగా శైలజ తన భర్త మరియు తన అక్క మౌనిక తో కలిసి మురుడిలో కాపురం ఉంటూన్నారని.తను తన అక్క భర్త గంగాధర్ ను పెళ్లి చేసుకోవడం వల్ల తన తల్లిదండ్రులు మరియు తన అక్క బాధపడుతుందని. ఈరోజు తెల్లవారుజామున మురడిలో ని తన ఇంటి బయట పెట్రోల్ పోసుకొని నిప్పటించుకోగా అది గమనించిన కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వారు మంటను ఆర్పి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. ప్రస్తుతం అనంతపురం హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది.ఈమె పుట్టినిల్లు గాజుల మల్లాపురం విడపనకల్ మండలం తల్లిదండ్రులు ఓబయ్య తాయమ్మ తన అక్క మౌనిక కు ఒక కొడుకు ఒక కూతురు సంతానం.



## చిలకలూరిపేట నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి విడుదల రజనీని మర్యాదపూర్వకంగా కలిసిన చిలకలూరిపేట నియోజకవర్గవైసిపి పార్టీ నాయకులు

అక్షర విజేత చిలకలూరిపేట

మాజీ మంత్రి వర్యులు చిలకలూరిపేట నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ విడదల రజిని ని మర్యాదపూర్వకంగా కలిసిన చిలకలూరిపేట నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు.



# చిలకలూరిపేటకు ఈ నెల 20 లోపే ఎన్టీఆర్ సుజల స్రవంతి: ప్రత్తిపాటి

## నీతి, నిలకడ లేని రాజకీయాలతో అభివృద్ధికి తీరనిచేటు: ప్రత్తిపాటి

అక్షర విజేత చిలకలూరిపేట

చిలకలూరిపేట ప్రజలకు ఈ నెల 20లోపే ఎన్టీఆర్ సుజల స్రవంతి ద్వారా సురక్షిత మంచినీరు అందించబోతున్నామని ప్రకటించారు మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ఈ నెలాఖరులోపు శివారు ప్రాంతాలు సహా అందరికీ శుద్ధిచేసిన మంచినీళ్లను అందించబోతున్నామన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో స్థానిక అవినీతి మంత్రి నిర్వాకాల కారణంగా నిలిచి పోయిన పథకాన్ని తాము వచ్చిన స్వల్ప వ్యవధిలోనే పూర్తిస్థాయిలో పున:ప్రారంభించబోతున్నందు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారాయన. అలాంటి నీతి నిలకడలేని మనుషులు, రాజకీయాల వల్ల ఎంతో చేటో, అభివృద్ధికి ఎంత విఘాతమో గమనించాలని కోరారు. చిలకలూరిపేట ప్రజల దాహార్తి తీర్చేలా సురక్షిత, మినరల్ వాటర్ అందించే ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం పున:ప్రారంభానికి సంబంధించిన పనులను ఆదివారం ఆయన పరిశీలించారు. పట్టణంలోని మంచి నీటిచెరువు వద్ద ఉన్న ఎన్టీఆర్ సుజల స్రవంతి ప్లాంట్ వద్ద నీటి శుద్ధి యంత్రాలకు జరుగుతున్న మరమ్మత్తుల వద్దకు స్వయంగా వెళ్లి అన్ని వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పట్టణపరిధిలో శివారు ప్రాంత ప్రజలకు సైతం మినరల్ వాటర్ ను సరఫరా చేయడమే లక్ష్యంగా ఈ ప్లాంట్ పునర్నిర్మిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం అలసత్వం, వేరేవాళ్లకు పేరు రాకూడదన్న కుళ్లు రాజకీయం కారణంగానే లక్షణమైన ప్లాంట్ ఈ దుస్థితికి చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్లుగా నిరుపయోగంగా ఉంచడం వల్ల మరమ్మత్తులకు కూడా పనికిరాని స్థితికి చేరిందని వాపోయారు. స్థానిక ఎమ్మెల్యేగా, మంత్రిగా విడదల రజినీ చేసిన పాపాలకు ఇది మరో నిదర్శనమన్నారు. ప్రజలు ఎలా పోయినా నాకేంటి అనేరీతిలో ఎన్నికలకు ఆర్నెళ్ల ముందే ఈ నియోజకవర్గాన్ని కూడా వదిలేసి పోయిన మనిషి మళ్లీ ఏ మొహం పెట్టుకుని ఇక్కడకు వస్తున్నా రో కూడా అర్థం కావడం లేదన్నారు. ఆ రోజు ప్రజలు దాహంతో ఉండకూడదని సొంతడబ్బుల్తో అయినా పథకాన్ని నడిపిద్దామనుకుంటే తప్పుడు కేసులతో వేధించాలని చూసింది ఎవరు మరిచి పోలేదన్నారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి. తెలుగుదేశం గత ప్రభుత్వంలో సీఎం





చంద్రబాబు ప్రజల దాహార్తి గమనించి, ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన నీటిని అందించినప్పుడే వారి ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందనే లక్ష్యంతో ఎన్టీఆర్ సుజలాస్రవంతి ప్లాంట్ ను ఆ నాడు ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్రంలో కుప్పం తరువాత చిలకలూరిపేటలోనే ఈ పథకం పునః ప్రారంభిస్తున్నామని, ప్రజలందరూ ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకుని సురక్షిత నీటిని వినియోగించుకోవాలని ఈ సందర్భంగా అందరికీ విజ్ఞప్తి చేశారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు.ఈ కార్యక్రమంలో ప్లాంట్ ఆర్గనైజర్ రామకృష్ణ , పేట మండల అధ్యక్షులు జవాజి మదన్,నాదెండ్ల మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఓటర్లుగా నమోదుపై ఇంటింట అవగాహన కల్పించిన కెఎల్ యు విద్యార్థులు.



అక్షర విజేత మంగళగిరి రూరల్...!

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశం, రాజ్యాంగం ప్రకారం 18 సంవత్సరాలు నిండిన పౌరులకు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించిందని కెఎల్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ ప్రిన్సిపల్ డాక్టర్ సుబ్రహ్మణ్యం ప్రజలకు సూచించారు. ఆదివారం మంగళగిరి మండలంలోని ఆత్మకూరు గ్రామంలో వర్సిటీ కంప్యూటర్ సైన్స్ అప్లికేషన్ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నూతన ఓటరుగా నమోదు, ఓటర్ కార్డులో మార్పులు, చేర్పులు, బదిలీ చేసుకునేందుకు అవకాశం ఉన్నట్లు వాలంటీర్లు ఇంటింటికి అవగాహన కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. మీ సమీపంలోని పోలింగ్ బూత్లలో బిఎల్ఓలు ఆదివారం అందుబాటులో ఉంటారని, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ధ్రువీకరణ పత్రాల నకళ్ళు అందజేసి ఓటరు నమోదు లేదా సవరణలు చేసుకోవచ్చని సిఎస్ఏ విభాగాధిపతి డాక్టర్ కె. భగవాన్ వివరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ డి. ఉషారాణి, అధ్యాపకులు జి. కిషోర్, ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి. సురేష్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. యూనివర్సిటీ విసి డాక్టర్ జి. పార్థసారథి వర్మ, ప్రొవిసిలు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్. వెంకట్రామ్, డాక్టర్ కె. రాజశేఖర్ రావు, డీన్ లు డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్, డాక్టర్ హబీబుల్లాఖాన్, ఎన్ఎస్ఎస్ పోగ్రామ్ కోఆర్డినేటర్ పి. శ్రీకాంత్ రెడ్డి తదితరులు సేవా కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లను అభినందించారు.



# ఆర్థిక సాయం చేస్తున్న ఉపాధ్యాయుల సంఘం

గోపాలపురం మండలం అక్షర విజేత, ఆర్థిక సాయం చేస్తున్న ఉపాధ్యాయుల సంఘం అరుంధతి ఉద్యోగ ఉపాధ్యాయ ఫెడరేషన్ తరుపున అందజేయడం జరిగింది. గోపాలపురం మండలం వాదాలకుంట గ్రామం లో ప్రత్తిపాటి సత్యవతి గారు థరాయిడ్ క్యాన్సర్ తో ఇబ్బంది పడుతూ ఉండగా పరిస్థితి తెలుసుకున్న అరుంధతి ఉద్యోగ ఉపాధ్యాయ ఫెడరేషన్ సంఘం తరపున బాధితురాలకు సుమారు 6000 రూపాయలు వైద్యం ఖర్చులకు నిమిత్తం అరుంధతి ఉపాధ్యాయ ఫెడరేషన్ సంఘం తరపున అందజేయడం జరిగింది. అలాగే గత నెలలో కొయ్యలగూడెం మండలం కన్నాపురం గ్రామానికి చెందిన భార్యాభర్తలు రోడ్డు ప్రమాదానికి గురై తలకు తీవ్ర గాయాలు అయ్యాయి ఏడిద మురళి, సంధ్య దంపతులు ప్రస్తుతం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్టు తెలుసుకున్న అరుంధతి ఉద్యోగ ఉపాధ్యాయుల ఫెడరేషన్ సంఘం తరపున వైద్యునిమిత్తం 6000 రూపాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా అరుంధతి ఉద్యోగ ఉపాధ్యాయ ఫెడరేషన్ సభ్యులు కెవి వి,



సత్యనారాయణ, బుల్లిపో మధు శేఖర్, మెరుపు జలమయ్య, చేపల రామారావు చేపల బాబురావు గారు, సిఆర్పి నాగరాజు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమమే నా ఊపిరి....

# ప్రజా సమస్యల పరిష్కారానికి భరోసా ఇస్తున్న యనమల రాజేష్.

అక్షర విజేత



కోటనందూరు.ప్రజా సంక్షేమమే ఊపిరి.. నేనున్నానని యనమల రాజేష్ భరోసా సీనియర్ తెలుగు దేశం నేత యనమల రాజేష్ ఎమ్మెల్యే యనమల దివ్య ఆశయ సాధనలో ముందడుగు వేస్తున్నారు.ఓవైపు పార్టీ యంత్రాంగాన్ని సమన్వయ పరుస్తూ క్షేత్ర స్థాయిలో గట్టి పునాదులు నిర్మిస్తున్న యనమల రాజేష్ ప్రభుత్వ పథకాలు ప్రజల ముంగిటకు తీసుకెళ్ళి సమర్ధ నాయకత్వం బాధ్యతలు భుజానేసుకున్నారు.మరో వైపు ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తున్నారు.ప్రజా వినతులు స్వీకరించి తనపరిధిలో ఉండే సమస్యలను పరిష్కరించి ప్రజా మెప్పు పొందుతున్నారు.తన పరిధి దాటిన సమస్యలను ఎమ్మెల్యే యనమల దివ్య దృష్టికి తీసుకెళ్ళి సంబందిత శాఖాధిపతుల నోటీసులో పెట్టి పరిష్కార చర్యలు చేపడుతున్న యనమల రాజేష్ తీరు ప్రశంసలందుకుంటున్నాయి.అ న్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉంటున్న రాజేష్ నాయకత్వంపై ప్రజల్లో నమ్మకం, విశ్వాసం వెల్లువెత్తుతుంది.

# రానున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై పక్క ప్రణాళికలను రూపొందించాలి...

## -జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి,సంబంధిత అధికారులకు ఆదేశాలు...

**అక్షరవిజేత,భీమవరం:**

స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమా వేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై జిల్లాసూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లా డుతూ, 2027 లో గోదావరి పుష్కరాలు రానున్నాయని, దీనికి సంబంధించిన ఏర్పాట్ల ను ముందు నుండే పక్కా ప్రణాళికతో ఉండాలని సూచిం చారు. జిల్లాలో ప్రధానంగా 33 పుష్కర ఘాట్లు ఉన్నాయని, ఆచంట, నరసాపురం, పెను గొండ, యలమంచిలి మండ లాల తహసిల్దారులు క్షేత్రస్థా యిలో చేయవలసిన ఏర్పాట్ల పై సమీక్షించి నివేదికలను సమర్పించాలన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పార్కింగ్, బందోబస్తు ఏర్పాట్లను చూడాలన్నారు. పంచాయ తీరాజ్, ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ పనులను చేపట్టాలని సూచించారు. ఆర్ అండ్ బి శాఖ రహదారులు, అంతర్గత రహదా రులు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అర్ధబ్ల్యూఎస్ అధికారులు త్రాగునీరు, క్లోరినేషన్ తదితర అంచనాలను రూపొందించా లన్నారు. జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ బందోబస్తు, పార్కింగ్ ప్రణాళికలను సిద్ధం చేయడం జరుగుతుందని, అలాగే వివిధ ఫోర్సుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, నరసాపురం ఆర్టీవో దాసిరాజు, జలవనుల శాఖ అధికారి అరుణ శ్రీ అర్ధబ్ల్యూఎస్ అధికారి నాగేశ్వర అధికారి కే.శ్రీనివాస రావు, ఆచంట, నరసాపు రం,యలమంచిలి తహసిల్దార్లు విద్యుత్, వైద్యశాఖల అధికా రులు, వివిధశాఖల కు అధికా రులు, తదితరులు పాల్గొన్నారు.



# నేషనల్ లిటరరీ పోయెట్స్ మీట్ లో దుర్గారావు మాస్టారు కి సత్కారం



**అక్షర విజేత అయినవిల్లి**

డా.బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం నుంచి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం శ్రీ శ్రీ కళావేదిక సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన గోదావరి కవనోత్సవంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల చింతనలంక హిందీ ఉపాధ్యాయుడు వీధి దుర్గారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గారావు కార్యసాధకులు అను శీర్షికతో కవితా గానం చేసినందుకు ఆయనను కార్యక్రమ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నన్నయ యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ శ్రీనివాసరావు,రిజిస్ట్రార్ సుధాకర్ , శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి ప్రోగ్రాం కన్వీనర్ డా. తరపట్ల సత్యనారాయణ, పార్థసారథి, బాలర్జున సత్యనారాయణ పాల్గొన్నారు. దుర్గారావుమాస్టారుని పలువురు అభినందించారు. ఉభయ రాష్ట్రాల కవులు కవయిత్రులు ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఉచిత ఇసుక టన్ను ఒక్కంటికి తిపర్రు లో రూ.96.02 ..

# ఔరంగాబాద్ లో రూ.229/- దీనికి రవాణా చార్జీలు అదనం...

**-ప్రభుత్వం నిర్దేశించిన ధరలనే వినియోగదారుడు చెల్లించాలి..**

**-వినియోగదారుడు ఇసుక రవాణా వాహనం కొరకు ఫెసిలిటేషన్ సెంటర్ ను వినియోగించుకోవాలి..**

**-ట్రాన్స్పోర్టర్లు రవాణా చార్జీల విషయంలో వినియోగ దారులకు సహకరించాలి..**

**-ఇసుక వినియోగదారుడు ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే ఉచిత ఇసుకును పొందాలి....**

**-జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు....**

**అక్షరవిజేత,భీమవరం:**

జిల్లాలో ఇసుక అందుబాటులో లేనందున తూర్పుగోదావరి జిల్లా తిపర్రు – 2 %డ% 3, ఔరంగా బాద్ రీచ్ ల ద్వారా ఇసుకను పొందేందుకు చర్య లు తీసుకోవడం జరిగిం దని తెలిపారు. వినియో గదారుడు ఉచిత ఇసుకను పొందుటకు ఇసుక వెలికితీత, లోడింగ్, అంతర్గత రవాణా, అన్లోడింగ్, ఇసుక రీచ్ ల నిర్వహణ చార్జీలు, జీఎస్టీ తో కలిపి టన్ను ఒక్కంటికి తిపర్రు లో రూ.96.02, ఔరంగాబాద్ లో రూ.229/- చెల్లించాల్సి ఉందని, దీనికి రవాణా చార్జీలు అదనం అన్నారు. ఇప్పటికే ఫలుదఫాలుగా ట్రాన్స్పోర్ట్ తో చర్చించి వినియోగదారుడికి నష్టం లేని విధంగా రవాణా చార్జీలను నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఇసుక రవాణా వాహనం కొరకు జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన ఇసుక ఫెసిలిటేషన్ సెంటర్ నెంబర్లకు 93914 45753, 86682 91997, 81869 39223, 95501 75144, 80991 99883, 91820 37274 లకు ఫోన్ చేసి పొందవచ్చునని తెలిపారు. సంబంధిత వాహనంలో వినియోగదారుడు నేరుగా రీచ్ కు చేరుకుని ఆధార్ కార్డు ద్వారా ఉచిత ఇసుకను టన్ను ఒక్కంటికి నిర్దేశించిన చార్జీల ను చెల్లించి పొందవచ్చు నని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ అవకా శాన్ని జిల్లా ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.



# ఒండ్రు ఇసుక - నాణ్యత ప్రమాణాలకు తిలోదకాలు .

## -ఇష్టారాజ్యంగా కాంట్రాక్టర్ శైలి , ప్రభుత్వ లక్ష్యాలకు తూట్లు.



**అక్షర విజేత / బుట్టాయిగూడెం.**

బుట్టాయిగూడెం మండలం శివాలయం వద్ద నుండి దొర మామిడి వెళ్లే మార్గమధ్యంలో కల్వర్టుల నిర్మాణంలో నాసిరకం ఇసుకను వాడుతూ నాణ్యత ప్రమాణాలను కాంట్రాక్టర్లు తుంగలో తొక్కుతున్నారు. నాణ్యత ప్రమాణాలను పర్యవేక్షించవలసిన అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించ వలసిన బాధ్యతను విస్మరించి , మామూళ్ల మత్తులో ఊగుతున్నారు. ఫలితంగా ఏళ్ల తరబడి ఉండవలసిన నిర్మాణాలు కొన్ని నెలలకే శిధిలమవుతున్నాయి. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో వెనుకబాటు కు గురవుతున్నాయి. ఏళ్ల తరబడి చేసిన పనులే మళ్లీ మళ్లీ చేస్తూ కాంట్రాక్టర్ల జేబులు నిండుతున్నాయి తప్పా , ప్రజలకు ఉపయోగం లేకుండా పోగా, ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం వాటిల్లుతుంది. సాధారణంగా ప్రభుత్వ పనులకు సంబంధించి మొదటి ప్రాధాన్యతగా గోదావరి ఇసుకను వాడుటకు అంగీకరిస్తారు. కానీ నిబంధనలను కాలరాస్తూ స్థానికంగా లభించే మట్టితో కూడిన నాసిరకం ఇసుకను కల్వర్టుల నిర్మాణానికి వాడుతూ , ఇస్టారాజ్యంగా కాంట్రాక్టర్లు వ్యవహరిస్తున్నారు. పనులకు సంబంధిత గుమస్తా ను అడుగగా నాసిరకం ఇసుకను ఒక అడుగు మాత్రమే ఉపయోగించామని , మిగిలిన మూడు అడుగులు నాణ్యత గల ఇసుకను వాడామని తెలియజేశారు. నిజానికి గత రెండు రోజుల నుండి మట్టితో కూడిన ఇసుకను ఉపయోగించి కల్వర్టు నిర్మాణాన్ని పూర్తి చేశారని స్థానికులు తెలిపారు. ఈ కల్వర్టుల నిర్మాణాలపై పూర్తి విచారణ జరిపి నాణ్యమైన నిర్మాణాలను అందించాలని స్థానిక ప్రజలు కోరుచున్నారు.



# రాష్ట్రీయ స్వయం సేవక సంఘ్ సభా మందిర ప్రారంభం...





## ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అంజిబాబు...

**అక్షరవిజేత,భీమవరం :**

భీమవరంలోని రాష్ట్రీయ స్వయం సేవక సంఘ్ రెండో అంతస్తులో నిర్మించిన సభా మందిర ప్రారంభోత్స వంలో కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజి బాబు)లు ప్రారంభిం చారు. శృంగావృక్షం శ్రీదత్త పీఠం పీఠాధిపతులు శ్రీసాయి దత్త నాగనంద సరస్వతీ స్వామీజీ, టీడీపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వర్రావు, పొత్తూరి బాపిరాజు, యిర్రింకి సూర్యారావు, వబిలిశెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం






**అక్షర విజేత, దేవరపల్లి**

దేవరపల్లి లోని జై కిసాన్ వృద్ధాశ్రమ లో బలుసు మెహర్ శ్రీరామకృష్ణ మహంత్ జన్మదినం సందర్భంగా వారి తల్లిదండ్రులు అయిన రాష్ట్ర మానవత కన్వీనర్ బలుసు సత్యనారాయణ విజయలక్ష్మి దంపతులు అనాధ వయో వృద్ధుల సమక్షంలో జన్మదిన వేడుకలు నిర్వహించుకున్నారు కేకు కట్ చేసి వృద్ధులకు పంపిణీ చేసినారు మరియు పళ్ళు, బిస్కెట్లు పంపిణీ చేసినారు భోజనం వసతులు ఏర్పాటు చేసినారు మరియు వృద్ధులకు నూతన రగ్గులు, వస్త్రాలు అందించినారు ఈ సందర్భంగా మండల మానవత డైరెక్టర్ మరియు రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు ఎల్లమాటి సత్యనారాయణ మాట్లాడుతూ మహంత్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి మరియు వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు నిర్వహించుకుంటూ అభినందనీయం అన్నారు. రాష్ట్ర మానవత కన్వీనర్ బలుసు సత్యనారాయణ మాట్లాడుతూ నవ మాసాలు కానీ పెంచిన తల్లిదండ్రులను చివరి దశలో మరియు వృద్ధాప్యంలో వదిలేసి నందున అనాధాశ్రమంలో జీవనం సాగిస్తున్నారు చాలా బాధాకరం మరియు తల్లిదండ్రులు చూడవలసిన బాధ్యత పిల్లలకు ఉన్నది మరియు సమాజంలో ప్రతి ఒక్కరు నైతిక విలువలతో బతకాలి అని కోరిన నారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి మండల మానవత హెల్త్ డైరెక్టర్ కరుటూరి పానయ్య, విజయ భాస్కర, వృద్ధాశ్రమం నిర్వాహకులు డి. భీమరాజు, తదితరులు పాల్గొన్నారు

# పర్యవేక్షకుడు కె అయ్యన్న పై చర్యలు లేవా..?






**అక్షరవిజేత, శ్రీశైలం :**

శ్రీశైల దేవస్థానంలో చీఫ్ సెక్యూరిటీ అధికారిగా పనిచేస్తూ భక్తులను బెదిరించి డబ్బులు వసూలు చేసిన కే అయ్యన్న పై ఉన్నతాధికారులు చర్యలు ఎందుకు తీసుకోలేదని చర్చ జరుగుతుంది. కె. అయ్యన్న అవినీతి వ్యవహారాన్ని వారా కమిడి అనే భక్తుడు దేవస్థానం కార్యాలయంలో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై పత్రికల్లో, టీవీల్లో వార్తలు రావడం జరిగింది. వెంటనే స్పందించిన ఇంచార్జ్ ఈవో ఈ .చంద్రశేఖర్ రెడ్డి తాత్కాలిక చర్యలు మాత్రమే తీసుకున్నారు. పర్యవేక్షకుడికి అయ్యన్న ను చీఫ్ సెక్యూరిటీ అధికారి బాధ్యతల నుంచి తప్పించారు. డబ్బులు వసూల్ వ్యవహారంపై విచారణ చేయాల్సిన అవసరం ఉంది. పోలీసుల పేరు చెప్పి కూడా డబ్బులు వసూలు చేయడం వల్ల సమగ్ర విచారణ జరిపించాలన్న డిమాండ్ వ్యక్తం అవుతుంది.

# కిడ్నీ బాధితునికి వైద్య ఖర్చులు నిమిత్తం.7000 ఆర్థిక సహాయం

**అక్షర విజేత, దేవరపల్లి**

దేవరపల్లి మండలం పల్లంట్ల గ్రామంలో మానవత స్వచ్ఛంద సేవ సంస్థ కార్యాలయంలో పల్లంట్ల గ్రామానికి చెందిన పెదపాటి వెంకటరత్నం, తండ్రి. సంకురయ్య నకు షుగర్ వ్యాధి వల్ల రెండు కిడ్నీలు ఫెయిల్ అయ్యి అనారోగ్యానికి గురి అయ్యి కుటుంబాన్ని పోషించలేక నాన్న అవస్థలు పడుతున్న అతనికి మానవత రాష్ట్ర కన్వీనర్ బలుసు సత్యనారాయణ, విజయలక్ష్మి దంపతుల కుమారుడైన బలుసు మెహర్ శ్రీ రామకృష్ణ మహంత్ జన్మదినం సందర్భంగా వైద్య ఖర్చు నిమిత్తం మరియు కుటుంబ పోషణ నిమిత్తం 5000 రూపాయలు విరాళంగా అందించినారు. మరియు సేవా సంస్థ సభ్యులు ఈ. డేవిడ్ వేయి రూపాయలు మరియు మానవత సభ్యులు మరియు కిరణ్ విద్య నికేతన్ కస్పాండెంట్ జి. ఎస్. ఆర్. రెడ్డి వెయ్యి రూపాయలు మొత్తం 7000 రూపాయలు అందించినారు. ఈ సందర్భంగా బలుసు సత్యనారాయణ మాట్లాడుతూ మరణం అనంతరం అవయధానాలు చేయు వ్యక్తులు నుండి కిడ్నీలు సమకూర్చుటకు సహాయ సహకారాలు అందిస్తామని మరియు మందులకు మరియు కుటుంబ పోషణ నిమిత్తం బంధుమిత్రుల నుండి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి మండల మానవతా హెల్త్ డైరెక్టర్ కరుటూరి పానయ్య, భాస్కర్, తదితర సభ్యులు పాల్గొన్నారు



# శ్రీకళ మొబైల్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు





**అక్షరవిజేత,భీమవరం :**

భీమవరం భీమేశ్వర స్వామి దేవస్థానం పక్కన నూతన శ్రీకళ మొబైల్స్ ను ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ప్రారంభించారు. ఈరోజుల్లో మొబైల్ లేని వారంటూ ఎవ్వరూ లేరని, ప్రతి ఒక్కరూ సరికొత్త మోడల్స్ లో మొబైల్స్ ను వినియోగించుకుంటున్నారని అన్నారు. నూతన వ్యాపార రంగం మరింత అభివృద్ధి సాధించాలని అన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వరరావు, వబిలిశెట్టి రామకృష్ణ, భూపతిరాజు మధువర్మ, ఇందుకూరి సతీష్ వర్మ, తోటకూర కనకరాజు, పచ్చమట్ల వెంకట సూర్యనారాయణ రాజు, పొత్తూరి సునీల్ వర్మ, కొప్పురావురి షణుముఖ్ కుమార్, హనుమంతు, బావిశెట్టి వీర వెంకట నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ ను కలిసిన చాత్రాతి



**అక్షర విజేత జీలుగుమిల్లి,**

కేంద్రమంత్రి శ్రీనివాస వర్మను భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి చాత్రాతి ప్రసాద్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. జంగారెడ్డిగూడెంలో జరిగిన క్షత్రియ వన సమారాధనకు శ్రీనివాస్ వర్మ విచ్చేశారు. ఈ సందర్భంగా స్థానిక నేత ఎం ఎస్ ఆర్ ఇంటివద్ద చాత్రాతి కలిశారు. ఈ సందర్భంగా చాత్రాతి ప్రసాద్ మాట్లాడుతూ పలు ప్రజా సమస్యలను, రైతాంగ సమస్యలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. ఇందుకు కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ సానుకూలంగా స్పందించారని చాత్రాతి తెలిపారు. ఈయన వెంట బిజెపి నాయకులు పైడిమర్ల కోటిరెడ్డి ఉన్నారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవీ విరమణ చేసిన జస్టిస్ డీవై చంద్రచూడ్




**-సీజేఐగా నేటితో ముగిసిన జస్టిస్ చంద్రచూడ్ పదవీకాలం**

**-2022లో బాధ్యతలు చేపట్టిన జస్టిస్ డీవై చంద్రచూడ్**

**-సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా**

**-51వ సీజేఐగా రేపు ప్రమాణ స్వీకారం**

భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీకాలం నేటితో ముగిసింది. సీజేఐగా ఆయన ఇవాళ పదవీ విరమణ చేశారు. డీవై చంద్రచూడ్ 2022 నవంబరు 9న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. అయోధ్య రామ మందిర వివాదం, ఆర్టికల్ 370, బుల్డోజర్ చర్యలు, స్వలింగ సంపర్కుల వివాహం, ఎన్నికల బాండ్లు, ప్రైవేట్ ఆస్తి వివాదం వంటి అత్యంత కీలకమైన అంశాలపై తన పదవీకాలంలో తీర్పులు ఇచ్చారు. ఆయన సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా 2016లో నియమితులయ్యారు. జస్టిస్ డీవై చంద్రచూడ్ తండ్రికి తగ్గ తనయుడిగా పేరుపొందారు. చంద్రచూడ్ తండ్రి యశ్వంత్ విష్ణు చంద్రచూడ్ (వైవీ చంద్రచూడ్) గతంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించారు. దేశ చరిత్రలో ఇప్పటివరకు అత్యధిక కాలం సుప్రీకోర్టు చీఫ్ జస్టిస్ గా పనిచేసింది వైవీ చంద్రచూడ్ ఒక్కరే. ఆయన వారసుడిగా న్యాయ వ్యవస్థలోకి అడుగుపెట్టిన డీవై చంద్రచూడ్, అంచెలంచెలుగా ఎదిగారు. సీజేఐ పదవికి డీవై చంద్రచూడ్ వన్నె తెచ్చారు. ఇక, డీవై చంద్రచూడ్ నేడు పదవీ విరమణ చేసిన నేపథ్యంలో, భారత 51వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా రేపు బాధ్యతలు స్వీకరించనున్నారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రేపు (నవంబరు 11) ఉదయం 10 గంటలకు జస్టిస్ సంజీవ్ ఖన్నాతో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు.

## ఏపీలో పలువురు ఐఏఎస్ అధికారులకు స్థానచలనం




**-ఆర్థిక శాఖ కార్యదర్శిగా రొనాల్డ్ రాస్**

**-పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శిగా కె.కన్నబాబుకు పూర్తి అదనపు బాధ్యతలు**

**-వ్యవసాయ, సహకార శాఖ డిప్యూటీ కార్యదర్శిగా డి.హరిత**

**-ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్**

ఏపీలో పలువురు ఐఏఎస్ అధికారులకు స్థానచలనం కలిగింది. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శిగా కె.కన్నబాబుకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. వ్యవసాయ, సహకార శాఖ డిప్యూటీ కార్యదర్శిగా డి.హరితను నియమించారు. ఇటీవలే తెలంగాణ నుంచి రిలీవ్ అయిన రొనాల్డ్ రాస్ ను ఆర్థిక శాఖ కార్యదర్శిగా నియమించారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ ఎండీగా బి. అనిల్ కుమార్ రెడ్డి... లేబర్, ఫ్యాక్టరీలు, బాయిలర్లు ఇన్స్యూరెన్స్ మెడికల్ సర్వీసెస్ అడిషనల్ సెక్రటరీగా గంధం చంద్రుడును నియమించారు. ఈ మేరకు ఏపీ సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఈ నెల 18న టీటీడీ నూతన పాలకమండలి సమావేశం



-ఇటీవల టీటీడీ పాలకమండలిని నియమించిన కూటమి ప్రభుత్వం

-25 మంది సభ్యులు, నలుగురు ఎక్స్ అఫిషియో సభ్యులతో బోర్డు

-చైర్మన్ గా బీఆర్ నాయుడు నియామకం

-తొలిసారిగా సమావేశమవుతున్న టీటీడీ నూతన పాలకమండలి

ఏపీ ప్రభుత్వం ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) నూతన పాలకమండలిని ప్రకటించిన సంగతి తెలిసిందే. 25 మంది సభ్యులు, నలుగురు ఎక్స్ అఫిషియో సభ్యులతో కూడిన టీటీడీ పాలకమండలిని ఏర్పాటు చేశారు. టీవీ5 చానల్ అధినేత బీఆర్ నాయుడు (బొల్లినేని రాజగోపాల్ నాయుడు) చైర్మన్ గా నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో, టీటీడీ నూతన పాలకమండలి నవంబరు 18న తొలిసారిగా సమావేశంగా కానుంది. తిరుమలలోని అన్నమయ్య భవన్ లో ఉదయం 10.15 గంటలకు ఈ సమావేశం ప్రారంభం కానుంది. ఈ మేరకు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు.

## చిలకలూరిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తగా ఎం రాధా కృష్ణ



**అక్షర విజేత చిలకలూరిపేట**

చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త గా యం రాధాకృష్ణ ను నియమించారు. ఈ రోజు పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి 50 నియోజకవర్గాలకు సమన్వయ కర్తలను నియమించారు. ఈ నియామకాలలో భాగం గా పల్నాడు జిల్లా లోని చిలకలూరిపేట సమన్వయకర్త గా 2019, 2024 ఎన్నికల్లో చిలకలూరిపేట శాసనసభ నియోజకవర్గం నుండి పోటీ చేసిన రాధాకృష్ణ ను నియమించారు.

## ఓటు నమోదు కేంద్రాలను తనిఖీ చేసిన తాసిల్దార్ కే రాజ్యలక్ష్మి




**అక్షర విజేత, దేవరపల్లి**

ఎస్ ఎస్ ఆర్ 2025 కొత్త ఓటరు ప్రత్యేక నమోదు కార్యక్రమం శనివారం, ఆదివారం మండలంలోని అన్ని పోలింగ్ బూత్ వద్ద కార్యక్రమాన్ని బి ఎల్ ఓ లు నిర్వహించారు. ఆదివారం దేవరపల్లి మండలంలోని 67వ పోలింగ్ బూత్. బందపురం గ్రామంలోని 52, 53 పోలింగ్ కేంద్రాల్లో నూతన ఓటర్లు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించిన దేవరపల్లి తాసిల్దార్ కే రాజ్యలక్ష్మి.. తాసిల్దారు వెంట సిబ్బంది, విఆర్వోలు, ఉన్నారు.

## తెలుగు సాహిత్యాభివృద్ధికి విశేష కృషి చేసిన ఆంగ్లేయుడు చార్లెస్ ఫిలిప్ బ్రౌన్

**అక్షరవిజేత,భీమవరం బీ**




తెలుగు సాహిత్యాభివృద్ధికి విశేష కృషి చేసిన ఆంగ్లేయుడు చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ అని, తొలి తెలుగు శబ్దకోశమును ఈయ నే పరిష్కరించి ప్రచురించాడని బార్ అసోసియేషన్ అధ్యక్షు లు యేలేటి న్యూటన్ అన్నా రు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలికల హాస్టల్ సీపీ బ్రోన్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. న్యూటన్ మాట్లాడుతూ బ్రౌన్ డిక్షనరీని ఇప్పటికి తెలుగులో ప్రామాణి కంగా ఉపయోగిస్తా రనిజ్ తెలుగు జాతికి సేవ చేసిన నలుగురు ఆంగ్లేయులలో ఒకరిగా బ్రౌన్ ను పరిగణిస్తా రని అన్నారు. తెలుగు పండితులు కలిగోట్ల గోపాల శర్మ మాట్లాడుతూ ఆంధ్ర భాషోద్ధారకుడు అని గౌరవించబడిన మహానుభా వుడు అని అన్నారు. చెరుకు వాడ రంగసాయి మాట్లాడు తూ ఆంధ్ర మహాభారతము", "శ్రీమద్భాగవతము"లను ప్రచురించాడని, తెలుగు నేర్చుకునే ఆంగ్లేయుల కొరకు వాచకాలు, వ్యాకరణ గ్రంథాలు రాసారని అన్నారు. డి రామ నాగేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఆశ్రమంలో ఘనంగా షన్విత జన్మదిన వేడుకలు.



**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం అనంత పల్లి గ్రామానికి చెందిన గురుమిల్లి ప్రసాద్ సాయి పద్మావతి దంపతుల ఏకైక కుమార్తె షన్విత జన్మదిన వేడుకలను వారి తల్లిదండ్రులు గొల్లగూడెం దివ్యంగుల,వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు తమ కుమార్తె జన్మదిన వేడుకలు ఆశ్రమంలో చేసుకోవడం ద్వారా తమకు ఎంతో సంతోషాన్ని కలిగించాయని ప్రసాద్ తెలిపారు నాలుగు గోడల మధ్యన తమ కుమార్తె జన్మదిన వేడుకలు పరిమితం కాకుండా ఇలాంటి వృద్ధాశ్రమంలో చేసుకోవడం ఆశ్రమంలో గల వారితో గడపడం తమకు ఎంతో ఉత్సాహం కలిగిందని ప్రసాద్ అన్నారు. అనంతరం షన్విత తో కేక్ కటింగ్ నిర్వహించి వృద్ధులకు చిన్నారులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించి వారికి పండ్లు మిఠాయిలు పంచిపెట్టారు



# శీ.శ్రీ.శ్రీ కురుమూర్తి స్వామి వారిని దర్శించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి







**- మంత్రులు, ఎమ్మెల్యేలు**

**-కురుమూర్తి దేవస్థానం మరియు మన్యం కొండ ఆలయాల అభివృద్ధికి శంకుస్థాపన**

**- జెడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ...**

అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో చీఫ్:

చిన్న చింతకుంట మండలం అమ్మపురం కురుమూర్తి స్వామి జాతర కు విచ్చేసిన రాష్ట్ర,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ,రొడ్లు భవనాలు శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి,వెంకటరెడ్డి,దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి,కురుమూర్తి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా సాగు నీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని, ఒకవేళ సాగు నీటి ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే చరిత్ర క్షమించదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. విద్య వైద్యం మరియు ఉపాధి ఈ మూడు అంశాలపై పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.గతంలో వలస జిల్లా గా పేరు తెచ్చుకున్న పాలమూరు కు వలస గా వచ్చిన కేసిఆర్ ను మహబూబ్ నగర్ నుంచి ఎంపిగా పంపితే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గా రెండు సార్లు పది సంవత్సరాలుగా ముఖ్యమంత్రి స్థానంలో ఉండి కూడా మహబూబ్ నగర్ జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించలేదని, కేవలం ఆయన తన ప్రాంత అభివృద్ధికి మాత్రమే నిధులు మళ్ళించారని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత సైతం పాలమూరు జిల్లా వివక్ష కు గురైందని ఆ వివక్ష నుంచి బయటపడేందుకు అరవై యేండ్ల తరువాత అవకాశం దొరికింది అని ముఖ్యమంత్రి అన్నారు. పాలమూరు ను అభివృద్ధి లో పరుగులు పెట్టించేందుకు, పాలమూరు యూనివర్సిటీ లో ఇంజనీరింగ్ మరియు లా కళాశాల ఏర్పాటుకు అనుమతి ఇచ్చామని, ఇక్కడ ఉన్న యువతకు నైపుణ్య శిక్షణలు అందించి, వారికి చక్కని భవిష్యత్తు అందించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. పాలమూరు జిల్లా లోని మన్యం కొండ కురుమూర్తి స్వామి దేవాలయాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రతి గ్రామానికి, ప్రతి తాండాకు బిటి రోడ్డు నిర్మాణానికి ఉమ్మడి జిల్లా కలెక్టర్ లు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు. అంతకు ముందు,కురుమూర్తి స్వామి దేవాలయం వద్ద 110 కోట్ల రూపాయలతో నిర్మించనున్న ఘాట్ రోడ్డు నిర్మాణపు పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి,మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, జిల్లా ఎస్పీ డి జానకి మరియు అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.